క్లుప్తంగా

సర్పంచ్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు

చిలుకూరు : మండలంలోని నారాయణపురం గ్రామ సర్పంచ్ తమ్మనబోయిన శంకర్ పలు అక్రమాలకు పాల్పడ్డాడని, విచారణ జరిపి అతనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం ఆ గ్రామంలోని పలువురు వార్డుసభ్యులు కలెక్టర్ వెంకట్రావ్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ తీర్మాణాలు లేకుండా ఇష్టానుసారంగా పనులు చేస్తూ ప్రభుత్వ డబ్బులు కాజేస్తున్నాడని ఆరోపించారు. ఫిర్యాదు చేసిన వారిలో ఉప సర్పంచ్ వెంకటనర్సిరెడ్డి, వార్డు సభ్యులు రాంబాబు, వీరస్వామి, వీరభద్రమ్మ, తిరీష, శ్రీను తదితరులు ఉన్నారు.

గడువు పొడిగింపు

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ డివిజన్‌లోని అన్ని మండలాల్లో ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణకు దరఖాస్తు గడువును ఏప్రిల్ 30వ తేదీ వరకు ప్రభుత్వం పొడిగించినట్లు ఆర్డీఓ వెంకారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జీఓ 58 ప్రకారం 125 చదరపు గజాల ప్రభుత్వ భూమి, జీఓ 59 ప్రకారం 125 చదరపు గజాల కంటే అదనంగా ఉన్న ప్రభుత్వ భూమిలో ఇల్లు, వాణిజ్య భవన నిర్మాణాలను క్రమబద్ధీకరించనున్నట్లు ఆయన తెలిపారు.

గ్రామ కంఠం భూమిని కాపాడాలని వినతి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న చిలుకూరు గ్రామస్తులు

చిలుకూరు : పాత చిలుకూరులోని అంకమ్మ గుడి వద్ద గల గ్రామ కంఠం భూమి ఆక్రమణకు గురైందని ఆ భూమిని కాపాడాలని కోరుతూ సోమవారం ఆ గ్రామానికి చెందిన పలువురు తహసీల్దార్ రాజేశ్వరికి వినతిపత్రం అందజేశారు. ఆక్రమణదారులపై తగు చర్యలు తీసుకొని గ్రామ కంఠం భూమిని కాపాడి గ్రామానికి అప్పగించాలని కోరారు. ఆ భూమిలో గ్రామ దేవతల ఆలయాలు నిర్మించాలన్నారు. కార్యక్రమంలో చిలుకూరు గ్రామస్తులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతలకు సన్మానం



అర్చకులను సత్కరిస్తున్న వాసవీ క్లబ్ సభ్యులు

కోదాడఅర్బన్ : పట్టణంలోని శ్రీ కోదండరామాలయం ప్రధాన అర్చకుడు సిరికొండ రామకృష్ణమాచార్యులు, శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ప్రధాన అర్చకుడు సిరికొండ గాయత్రీప్రసాద్ ఆచార్యులు ఉత్తమ అర్చక రత్న అవార్డులు, వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయ అర్చకుడు కాండూరి వంశీకృష్ణ ఆచార్యులు ఉత్తమ జ్యోతిష్య రత్న అవార్డు అందుకున్నారు. వీరిని సోమవారం పట్టణంలోని శ్రీ కోదండరామాలయంలో వాసవీ క్లబ్ సభ్యులు సత్కరించారు. ఈ సందర్భంగా అర్చకులకు శ్రీ సత్యానాయి రైస్ కార్పొరేషన్ మేనేజింగ్ పార్టనర్ కేశా వెంకటేశ్వరరావు, సుజాత దంపతులు రూ.50 కేజీల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్ కార్యదర్శి సేకు శ్రీనివాసరావు, అధ్యక్షుడు ఇమ్మడి సతీష్‌బాబు, ప్రసాద్, విజయశేఖర్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకు కాంగ్రెస్



ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కోదాడ : మాయమాటలతో ప్రజలను మోసం చేస్తున్న బీఆర్ఎస్‌కు వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని పలువురు కాంగ్రెస్ నాయకులు కోరారు. సోమవారం కోదాడ పట్టణ పరిధిలోని 26వ వార్డులో నిర్వహించిన గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, వంగవేటి రామారావు, కందుల కోటేశ్వరరావు, బాగ్దాద్, బాజాన్, బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలపై అవగాహన

హుజూర్‌నగర్ : పట్టణంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాలలో పోషణ పక్షోత్సవంలో భాగంగా సోమవారం చిరుధాన్యాలపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా చిరుధాన్యాలలోని పోషక విలువల గురించి వివరించారు. ఆయా కేంద్రాల నిర్వాహకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఘనంగా వెల్ బేబీ షో



చిన్నారులకు బహుమతులు అందజేస్తున్న సూపర్‌వైజర్ సునీత

చిలుకూరు : చిలుకూరు అంగన్‌వాడీ కేంద్రం-4లో పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా సోమవారం చిన్నారులకు వెల్ బేబీ షోను ఘనంగా నిర్వహించారు. వెల్ బేబీ షోలో పాల్గొన్న చిన్నారులకు సూపర్‌వైజర్ సునీత బహుమతులు అందజేశారు. టీచర్లు సిరికొండ కవిత, జయలక్ష్మి, నిర్మల, సరస్వతి, లక్ష్మి పాల్గొన్నారు.

కష్టాల్లో వేద పాఠశాల



వేదపాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు

- నిధుల కొరతతో నిర్వహణ భారం
- దాతలు సహకరించాలని వేడుకోలు

మఠంపల్లి : మండలంలోని పవిత్ర కృష్ణానది తీరాన, ఆంధ్ర సరిహద్దు ప్రాంతంలో ప్రసిద్ధిగాంచిన మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో ఏర్పాటు చేసిన వేదస్మార్త పాఠశాలకు కష్టాలొచ్చాయి. నిధుల లేమితో పాఠశాల నిర్వహణ భారంగా మారింది. వేదం నేర్చుకునే విద్యార్థుల భోజన వ్యవస్థ, పుస్తకాలు, వారికి చదువు చెప్పే ఉపాధ్యాయులకు వేతనాలు చెల్లించలేని పరిస్థితి నెలకొంది. దాతల సహకారంతో ఇన్నాళ్లు బాగానే ఉన్నా గత ఏడాది కాలంగా దాతల సహకారం తగ్గడంతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

23 మంది విద్యార్థులు..

మట్టపల్లిలో 2018 ఏప్రిల్ 13న వేదస్మార్త పాఠశాలను ఏర్పాటు చేశారు. దీంతో ఆనాటి నుంచి ప్రతినిత్యం ఉదయం, సాయం సంధ్య వేళలలో వేద ఘోషతో పాఠశాల అలరారుతున్నది. దేవాలయంలో జరిగే మహానివేదనతో పాటు ప్రత్యేక పూజలకు స్థానిక అర్చకులతో పాటు వేదమంత్రపఠనంతో విద్యార్థులు ఆకట్టుకుంటున్నారు. అయితే ఈ పాఠశాలలో ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన 23 మంది బ్రాహ్మణ విద్యార్థులు వేదం అభ్యసిస్తున్నారు. 10 సంవత్సరాలు పాటు కృష్ణయజుర్వేదం, మరో 5 సంవత్సరాలు స్మార్తము నేర్పించడం జరుగుతుందని ఉపాధ్యాయులు తెలిపారు. తెలుగు రాష్ట్రాలలోని పలు ప్రాంతాలకు చెందిన విద్యార్థులు వేదమంత్రాలను అలవోకగా పఠించుతుండటంతో పాఠశాల పరిసరాలు నిత్యం వేదపారాయణంతో మార్మోగుతున్నాయి.

దాతల కోసం ఎదురుచూపు..

వేద పాఠశాలలో విద్యార్థులకు ఫలహారాలు, భోజనాలు, కాస్మోటిక్స్ వంటివి అందజేసేందుకు నిధుల లేమితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వేదానికి పుస్తకాల కొనుగోలు సైతం భారంగా ఉందని తెలుపుతున్నారు. విద్యార్థులకు దుస్తులు, పుస్తకాలు, ముఖ్యంగా ఉపాధ్యాయుల వేతనాలు సైతం చెల్లించేందుకు కష్టతరంగా మారిందని అంటున్నారు. సహాయం అందించే దాతల కోసం ఎదురు చూస్తున్నామన్నారు. అయితే పాఠశాల అభివృద్ధికి సహకరించే దాతలకు ఇన్ కమ్ టాక్స్ రాయితీ కూడా ఉంటుందని తెలుపుతున్నారు. నిత్యం వేదఘోషతో అలరారే మట్టపల్లి క్షేత్రంలో గల వేదస్మార్త పాఠశాల కొనసాగింపునకు ప్రతిఒక్కరూ సహకరించాలని కోరుతున్నారు.

నిర్వహణ కష్టంగా మారింది



మట్టపల్లి పవిత్ర క్షేత్రం, అటవీప్రాంతం, పవిత్రమైన నదీతీరం అన్నింటిని పరిగణలోకి తీసుకుని అక్కడ వేద పాఠశాల ఏర్పాటు చేశాం. దాతల సహకారంతోనే పాఠశాల కొనసాగించాలని నిర్ణయించి ఏర్పాటు చేశాం. కానీ ప్రస్తుతం పెరుగుతున్న నిత్యావసర ధరలతో నిర్వహణ కష్టంగా మారింది. దాతలు సహకరించాలి.

– సూరి లక్ష్మీనారాయణశర్మ, వేద పాఠశాల నిర్వాహకుడు

ప్రశాంతంగా 'పది' పరీక్షలు ప్రారంభం



హుజూర్‌నగర్‌లో పరీక్ష కేంద్రంలోకి వెళ్తున్న పదవ తరగతి విద్యార్థులు



గరిడేపల్లిలో విద్యార్థులను తనిఖీ చేసి పరీక్ష కేంద్రంలోకి పంపుతున్న ఉపాధ్యాయులు

చిలుకూరు : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గ్లోబస్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో సోమవారం పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. చిలుకూరు జెడ్పీహెచ్‌ఎస్‌లో 188 మంది విద్యార్థులకు గాను 187 మంది హాజరుకాగా, గ్లోబస్ పాఠశాలలో 211 మంది విద్యార్థులకు గాను 210 మంది విద్యార్థులు హాజరైనట్లు ఎంఈఓ సలీమ్ షరీఫ్ తెలిపారు.

గరిడేపల్లి : పదవ తరగతి పరీక్షలకు మొదటి రోజు సోమవారం మండలంలోని 9 ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు హాజరయ్యారు. గరిడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 135 మంది విద్యార్థులకు 135 మంది, చైతన్య స్కూల్‌లో 111 మంది విద్యార్థులకు 111 మంది విద్యార్థులు హాజరైనట్లు ఎంఈఓ చత్రునాయక్ తెలిపారు.

నేరేడుచర్ల : మండల కేంద్రంలో పదవ తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. నేరేడుచర్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 220 మంది విద్యార్థులకు గాను 219 మంది, శ్రీవాణి స్కూల్‌లో 191 మంది విద్యార్థులకు 191 మంది విద్యార్థులు, ప్రగతి విద్యాలయంలో 197 మంది విద్యార్థులకు గాను 197 మంది విద్యార్థులకు హాజరైనట్లు ఎంఈఓ పానుగోతు చత్రునాయక్ తెలిపారు.

ఏడుగురు గైర్హాజరు

కోదాడఅర్బన్ : పట్టణంలో పదవ తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. 10 పరీక్ష కేంద్రాల్లో 2194 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా ఏడుగురు గైర్హాజరు అయినట్లు ఎంఈఓ సలీం షరీఫ్ తెలిపారు.

నడిగూడెం : మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల, సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలల్లో సోమవారం 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. బాలుర ఉన్నత పాఠశాలలో 135 మందికి 135 మంది, బాలికల గురుకుల పాఠశాలలో 179 మంది హాజరు కాగా ఒకరు గైర్హాజరైనట్లు ఎంఈఓ ఎండీ.సలీం షరీఫ్ తెలిపారు.

నూరుశాతం హాజరు

మునగాల : మండల కేంద్రంలోని రెండు పదవ తరగతి పరీక్ష కేంద్రాల్లో సోమవారం నిర్వహించిన పరీక్షకు విద్యార్థులు నూరుశాతం హాజరైనట్లు ఎంఈఓ ఎండీ.సలీమ్ షరీఫ్ ఒక ప్రకటనలో తెలిపారు. తాడువాయి శివారులోని సెయింట్ ఆన్స్ పాఠశాల, మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో పరీక్షకు 299 మంది హాజరైనట్లు తెలిపారు.

742 మంది హాజరు

హుజూర్‌నగర్ : పట్టణంలో ఏర్పాటు చేసిన 4 పరీక్ష కేంద్రాలలో సోమవారం పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. 744 మంది విద్యార్థులకు గాను కృష్ణవేణి స్కూల్‌లో 144 మంది, వీవీఎంలో 200 మంది, శ్రీ చైతన్యలో 200 మంది, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 200 మంది మొత్తం 742 మంది విద్యార్థులు పరీక్షలు రాసినట్లు అధికారులు తెలిపారు. పరీక్ష కేంద్రాలను ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీ చేశారు.

విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి

పాలకవీడు : టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ ఘటన మరువకముందే వికారాబాద్ జిల్లాలో పదవ తరగతి పరీక్ష ప్రశ్నపత్రం లీకేజీ కావడం అధికార యంత్రాంగం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారన్న దానికి నిదర్శనమని, ఈ ఘటనలకు బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి సబిత వెంటనే రాజీనామా చేయాలని గిరిజనశక్తి రాష్ట్ర కార్యదర్శి కేశావత్ మధునాయక్ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. టీఎస్‌పీఎస్సీని రద్దు చేయాలని, పేపర్ లీకేజీలకు పాల్పడిన వ్యక్తులు అందుకు కారకులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీలు, పాఠశాలల విద్యార్థులు ఆయా విద్యా సంస్థల్లో ఒత్తిళ్లు, ర్యాగింగ్‌లతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఇలాంటి ఘటనలు తరచూ వెలుగులోకి వస్తున్నా అధికారులు చర్యలు చేపట్టకపోవడం సరికాదన్నారు. విద్యార్థుల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాటమాడుతుందన్నారు. ప్రశ్నపత్రాల లీకేజీ ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు.

రేషన్‌కార్డులు లేక పేదలు పథకాలకు దూరం

నేరేడుచర్ల : అర్హులైన పేదలందరికీ ప్రభుత్వం రేషన్‌కార్డులు మంజూరు చేయాలని బీఎస్పీ మండల అధ్యక్షుడు తొక్కల నాగార్జున డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని వైకుంఠాపురంలో జరిగిన ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రేషన్‌కార్డులు లేకపోవడంతో పేదలు ప్రభుత్వ పథకాలకు దూరం అవుతున్నారని, పేద విద్యార్థులు ఉపకార వేతనాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో పుల్లమ్మ, మల్లమ్మ, సైదులు, వెంకన్న, వెంకటేశ్వర్లు, లచ్చమ్మ, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

విచారణ జరిపించాలి

మఠంపల్లి : వికారాబాద్ జిల్లా తాండూర్‌లో పదవ తరగతి పరీక్ష పత్రం లీకేజీపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరపాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.చందర్‌రావు సోమవారం డిమాండ్ చేశారు. మరోసారి ఇలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా బాధ్యులను కఠినంగా శిక్షించాలన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

హుజూర్‌నగర్ : పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో కన్నెగుండ్ల పుష్పవతి జ్ఞాపకార్థం భర్త కన్నెగుండ్ల వెంకటేశ్వర్లు సోమవారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బాటసారులకు నీళ్లతో పాటు నిమ్మరసాన్ని పంపిణీ చేశారు. వాసవీ క్లబ్ సభ్యులు ఎ.రవికుమార్, స్వామి, గోపి, ఎం.చిరంజీవి, వి.రమేష్ బాబు, సీహెచ్.అనంతరాములు, బి.శ్రీనివాస్, వి.రామ్‌నరేష్ పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలి

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : చింతలపాలెం మండలంలోని గుడిమల్కాపురంలో మెయిన్ రోడ్డు నుంచి కొత్త కాలనీకి వెళ్లే రోడ్డును ఒక వ్యక్తి ప్రొక్లెయిన్‌తో తవ్విన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని సోమవారం గ్రామస్తులు ఎంపీఓ శ్రీనివాసరావుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రోడ్డుకు అడ్డంగా గోతు తవ్వడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. ఉన్నతాధికారులు స్పందించి తవ్విన రోడ్డును పరిశీలించి వెంటనే పునరుద్ధరించాలని కోరారు. కార్యక్రమంలో గెడిమల్కాపురం గ్రామస్తులు పాల్గొన్నారు.

టీడీపీ కోఆర్డినేటర్‌గా మండవ వెంకటేశ్వర్లు



నియామకపత్రం అందజేస్తున్న కాసాని జ్ఞానేశ్వర్

హుజూర్‌నగర్ : తెలుగుదేశం పార్టీ హుజూర్‌నగర్ నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా మండవ వెంకటేశ్వర్లు గౌడ్ నియమితులయ్యారు. సోమవారం హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ఆయనకు నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన స్థానికంగా మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

వర్షానికి దెబ్బతిన్న పంటల పరిశీలన



రేవూరులో నేలవాలిన పంటను పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

మేళ్లచెరువు : మండలంలో ఆకాల వర్షానికి పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు నాగారపు పాండు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. సోమవారం మండలంలోని రేవూరు, రామాపురం గ్రామాల్లో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు పల్లె వెంకటరెడ్డితో కలిసి పంట పొలాలను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ పదిరోజుల్లో చేతికొచ్చే మొక్కజొన్న, జొన్న, వరి పంటలు నేలమట్టం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరానికి రూ. 35 వేల నష్టపరిహారం అందించాలన్నారు. ఈమేరకు మండల వ్యవసాయాధికారి శ్రీనివాస్‌గౌడ్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో వట్టెపు సైదులు, హుస్సేన్, సుందర మహేశ్వరరెడ్డి, ఆదినారాయణ, వెంకన్న, సత్యనారాయణ, నరసింహరావు, కొండలు, అర్జున్‌రావు, పూర్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

మాదిగలను మోసం చేస్తున్న బీజేపీ ప్రభుత్వం



బీజేపీ జిల్లా అధ్యక్షుడు భాగ్యరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : ఎస్సీ వర్గీకరణపై బీజేపీ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ఎంఎస్పీ నియోజకవర్గ కోఆర్డినేటర్లు ఏపూరి రాజు, సీహెచ్.బాలచంద్రుడు రాష్ట్ర నాయకుడు కె.ఆంజనేయులు కోరారు. ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించేలా బీజేపీ ప్రభుత్వం చొరవ చూపాలని కోరుతూ సోమవారం చింతలపాలెం మండలం దొండపాడులో బీజేపీ జిల్లా అధ్యక్షుడు భాగ్యరెడ్డికి ఎంఎస్పీ, ఎంఆర్‌పీఎస్‌ల ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వస్తే 100 రోజుల్లోనే వర్గీకరణ చేస్తానని చెప్పి నేటికీ వర్గీకరణ చేయకుండా బీజేపీ ప్రభుత్వం మాదిగలను మోసం చేస్తోందని ఆరోపించారు. ఎంఎస్పీ, ఎంఆర్‌పీఎస్ నాయకులు బచ్చలకూరి ప్రసాద్, చిలక యేసు, రుద్రపంగు రమేష్, బండారి వీరబాబు, కత్తుల కాంతి, శేఖర్, రవి, వి.శ్రీను, డి.సురేంద్ర, బాజీ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న తిరుకల్యాణ అధ్యయనోత్సవాలు



పూజలు నిర్వహిస్తున్న భక్తులు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో ఉన్న శ్రీశాల్మలీకంద ఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి ఆలయంలో తిరుకల్యాణ అధ్యయనోత్సవాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా సోమవారం ఉదయం సుప్రభాతసేవ, స్వామి అమ్మవార్లకు ఆరాధన, అష్టోత్తర శతనామావళి, విష్ణుసహస్రనామ పారాయణం తదితర పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం తొలక్కం కార్యక్రమంలో భాగంగా స్వామి అమ్మవార్లను ఆళ్వారాదులను ఆలయం చుట్టూ ప్రదక్షిణం చేసి అనంతరం కొతారి ప్రవేశం, ప్రబంధ సేవాకాల పారాయణం, తీర్థప్రసాద వినియోగం గావించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ ఎంపీ లక్ష్మణరావు, చైర్మన్ గండు సైదులు, ధర్మకర్తలు సురభి కమల్, పవన్‌కుమార్, గురవయ్య, రామకృష్ణ, మట్టపల్లి, అంజమ్మ, అర్చకులు ముడుంబై శ్రీనివాసాచార్యులు, అనంతచార్యులు, మనోహరచార్యులు, హరీష్‌కుమార్‌చార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

కార్యకర్తలు సమన్వయంతో ముందుకెళ్లాలి

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి, చిత్రంలో బడుగుల లింగయ్యయాదవ్, మెట్టు శ్రీనివాస్

మేళ్లచెరువు : బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకెళ్లాలని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో జరిగిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, ఆత్మీయ సమ్మేళన ఇన్‌చార్జి, రోడ్డు భవనాల కార్పొరేషన్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌తో కలిసి పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పథకాలపై ప్రజలతో చర్చించి ప్రతి పక్షపార్టీల విమర్శలను తిప్పిగొట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో రూ. 3500 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి నియోజకవర్గాన్ని రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలబెట్టిందుకు కృషి చేస్తున్నానన్నారు. స్థానిక సిమెంట్ పరిశ్రమల్లో యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి చేయడానికి రాజకీయాల్లోకి వచ్చానని అధికారులకు ఆదేశాలు ఇస్తూ ప్రజలకు సేవకుడిగా ఉంటున్నాని తెలిపారు. ఎంపీ ఉత్తమ్ మేళ్లచెరువు జాతరను రాజకీయం చేయలనుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ కార్యకర్తలు జాతర ఖర్చులకు ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని డబ్బులు అడిగితే వారికి డబ్బులు ఇవ్వబుద్ధి కాక పోలీస్‌స్టేషన్ ఎదుట ధర్నా చేపట్టాడని విమర్శించారు. ధైర్యం ఉంటే అభివృద్ధిపై పోటీపడాలని, అభివృద్ధిపై చర్చకు రావాలని సవాల్ విసిరారు. రైతుల కోసం గత ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన లిఫ్టులు రెండు సంవత్సరాలకే పనిచేయకుండా పోయాయని అందు కోసమే రూ. 2 వేల కోట్లతో ముక్త్యాల, జాన్‌పాడు లిఫ్టులు మంజూరు చేయించి పనులు మొదలు పెడుతుంటే దాన్ని రాజకీయం చేస్తూ రైతులను తప్పుదోవ పట్టిస్తున్నాడని ఆరోపించారు. అనంతరం మండల కేంద్రంలో నూతన గ్రామపంచాయతీ భవనం, పల్లె ప్రకృతి వనం, రైతు వేదిక శిలాఫలకాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో శానంపూడి రజితారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు భసవయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామలింగారెడ్డి, సర్పంచ్ శంకర్‌రెడ్డి, డబాల వెంకటరెడ్డి, జనిగ సైదులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జనిగ వెంకటేశ్వర్లు, వెంకటయ్య, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ : విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి

విజేతలకు బహుమతులు ప్రదానం

హుజూర్‌నగర్ : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పంచాయతీ కార్యదర్శులకు నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన జట్లకు ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సోమవారం బహుమతులు ప్రదానం చేశారు. ఈ పోటీలలో మొత్తం 12 మండలాల నుంచి క్రీడాకారులు పాల్గొనగా మఠంపల్లి మండల పంచాయతీ కార్యదర్శుల జట్టు మొదటి బహుమతి, ట్రోఫీని కైవసం చేసుకోగా కోదాడ మండల పంచాయతీ కార్యదర్శుల జట్టు ద్వితీయ బహుమతి, ట్రోఫీని గెలుచుకుంది. కార్యక్రమంలో నిర్వాహకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్యకు ఘన నివాళి



హుజూర్‌నగర్ : దొడ్డి కొమురయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఆర్డీఓ, తహసీల్దార్



నడిగూడెంలో దొడ్డి కొమురయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న తహసీల్దార్ నాగేశ్వరరావు



నేరేడుచర్ల : కొమురయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ జయబాబు



కోదాడలో నివాళులర్పిస్తున్న బీఎస్పీ నాయకులు

నేరేడుచర్ల : నేరేడుచర్ల పురపాలక సంఘం కార్యాలయంలో దొడ్డి కోమరయ్య 96వ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్. వెంకటేశ్వర్లు, మేనేజర్ అశోక్‌రెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

నడిగూడెం : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం దొడ్డి కొమురయ్య జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్ టి.నాగేశ్వరరావు, ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల వ్యవసాయాధికారి ఎం.రాజగోపాలరావు, ఎంపీఓ ఎర్రలింగారెడ్డి, ఆర్ఐ గోపాలకృష్ణ, ఏపీఎం రామలక్ష్మి, ఏపీఓ నగేష్, ఏఈ దుర్గయ్య పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : పట్టణంలోని ఆర్డీఓ, తహసీల్దార్ కార్యాలయాలలో సోమవారం దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొమురయ్య చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్డీఓ వెంకారెడ్డి, తహసీల్దార్ వజ్రాల జయశ్రీ, ఆయా కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ ఆధ్వర్యంలో..

కోదాడ : పీడిత ప్రజల పక్షాన నిలిచి ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాడిన తెలంగాణ యోధుడు దొడ్డి కొమురయ్య అని బీఎస్పీ నాయకుడు పిల్లుట్ల శ్రీనివాస్ అన్నారు. సోమవారం బీఎస్పీ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో దర్మేందర్, బుడిగం మల్లేష్, కందుకూరి ఉపేందర్, వెంపటి నాగమణి, ముదిగొండ నాగయ్య, గోపాల్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

హోరాహోరీగా ఎద్దుల పందేలు



పందేలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి



పందేలను ప్రారంభిస్తున్న పద్మ సీడ్స్ కంపెనీ యజమాని హనిమిరెడ్డి, రామచంద్రయ్య

మఠంపల్లి: మండలంలోని రఘునాధపాలెంలో శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకుని స్థానిక బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి ఎద్దుల బండలాగుడు పోటీలను మూడవరోజైన సోమవారం సాయంత్రం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలన్నారు. ఈపోటీలలో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన గుంటూరు, కృష్ణా, ఒంగోలు, పల్నాడు, సూర్యాపేట, ఖమ్మం తదితర జిల్లాలకు చెందిన గిత్తలు హోరాహోరీగా తలపడుతున్నాయి. ప్రతిరోజు రాత్రి పొద్దుపోయేంతవరకు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు ఇరుగుపిచ్చయ్య, నాయకులు హఫీజ్‌ఖాన్, సాములపుల్లారెడ్డి, పెద్దహసన్‌సా, పందిరి ప్రతాపరెడ్డి, సుదాకర్‌రెడ్డి, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..

రఘునాధపాలెంలో శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా కాంగెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి ఎద్దుల పందేలు రసవత్తరంగా కొనసాగుతున్నాయి. సోమవారం ఆరుపండ్ల విభాగంలో పోటీలను పల్నాడు జిల్లా పిడుగురాళ్లకు చెందిన పద్మా సీడ్స్ కంపెనీ యజమాని హనిమిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రామచంద్రయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ పోటీలలో ఖమ్మం, సూర్యాపేట, గుంటూరు, పల్నాడు, నంద్యాల, కర్నూలు కృష్ణా జిల్లాలకు చెందిన గిత్తలు పాల్గొన్నాయి. కాగా పోటీలకు ప్రతిరోజు అర్ధరాత్రి వరకు ఫ్లడ్‌లైట్ల వెలుతూరులో నిర్వహించి దాతల సహకారంతో వెంటనే నగదు బహుమతులు అందజేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తిరుమలశెట్టి అప్పయ్య, యాదగిరికోటయ్య, మా ఘం నరసింహారావు, బొబ్బా సీతారామిరెడ్డి, సుంకా చౌదరిరెడ్డి, రవీందర్‌రెడ్డి, నాగుల్‌మీరా, సామేలు, అచ్చయ్య, జమీల్, భద్రారెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పథకాలను ప్రజలకు వివరించాలి



మాట్లాడుతున్న బీఆర్ఎస్ క్లస్టర్ ఇన్‌చార్జ్ బ్రహ్మారెడ్డి

మఠంపల్లి : రాష్ట్ర పభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధిని ప్రజలకు వివరించి బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆ పార్టీ మఠంపల్లి క్లస్టర్ ఇన్‌చార్జ్ గుండా బ్రహ్మారెడ్డి కోరారు. సోమవారం మఠంపల్లి సమీపంలోని శ్రీలక్ష్మీనరసింహ కల్యాణ మండపంలో జరిగిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన సన్నాహక సమావేశం పార్టీ మండల అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ ఈనెల 16, 17తేదీలలో జరిగే ఆత్మీయ సమ్మేళనాలను దిగ్విజయం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పార్వతీకొండానాయక్, జెడ్పీటీసీ జగన్‌నాయక్, సర్పంచ్, వరదాపురం క్లస్టర్ ఇన్‌చార్జ్ మన్నెం శ్రీనివాస రెడ్డి, నవీన్‌నాయక్, బీవీరామారావు, నలబోలు వెంకటరెడ్డి, భక్షానాయక్, నాగిరెడ్డి, సైదమ్మ, తదితరులు పాల్గొన్నారు.